నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 31 అక్టోబర్ 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు : 12
TUESDAY, OCTOBER 31, 2023 | | PAGES


ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ శాసనసభ అభ్యర్థుల ప్రచారం జోరుగా సాగుతోంది. పది నియోజకవర్గాలకు సీఎం కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించడంతో అందరూ తమ అనుచరగణంతోపాటు కుటుంబ సభ్యులను సైతం రంగంలోకి దించి ప్రచారంలో దూసుకుపోతున్నారు. వాడవాడలా.. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ.. మ్యానిఫెస్టోలోని అంశాలపై అవగాహన కల్పిస్తూ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ పాలనలో ఇప్పటికే పట్టణాలు, పల్లెలు, మారుమూల ఏజెన్సీ ప్రాంతాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాయని, ఆ అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేస్తున్నారు. గ్రామాల్లో ప్రచారానికి వెళ్తున్న అభ్యర్థులకు మహిళలు హారతులు పట్టి.. పూలు చల్లుతూ.. బొట్టుపెట్టి ఘన స్వాగతం పలుకుతున్నారు.

*- ఖమ్మం, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# కారు.. ప్రచార జోరు






- ఉమ్మడి జిల్లాలో ముమ్మరంగా బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం
- ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన
- మ్యానిఫెస్టోను చూపుతూ అంశాలపై వివరిస్తున్న నాయకులు, కార్యకర్తలు
- బీఆర్ఎస్ అభ్యర్థులకు ఘన స్వాగతం పలుకుతున్న పల్లెలు

లోపలి పేజీల్లో..



తుమ్మల సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో

## ఖమ్మం నగరానికి చేసిన మేలు ఏమిటి?

- నా హయాంలోనే నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి
- బీఆర్ఎస్‌కు ఓటు వేసి విలువలు లేని తుమ్మలను ఓడించాలి
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

4

## అభివృద్ధిని చూసి ఆదరించండి

- మండలంలో ఐదేళ్లలో వందల కోట్లతో అభివృద్ధి
- రైతుబంధు వద్దన్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి : ప్రభుత్వ విప్ రేగా
- బీఆర్ఎస్‌లో చేరిన 20 కాంగ్రెస్ కుటుంబాలు



మల్లారం గ్రామంలో పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

4

5న సీఎం కేసీఆర్

## ప్రజాశీర్వాద సభను విజయవంతం చేయాలి

- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

8వ పేజీలో



బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే వనమా

## బీఆర్ఎస్ వెంటే ప్రజలు

- కార్యకర్తలు గడపగడపకూ సంక్షేమ పథకాలు తీసుకెళ్లాలి
- అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపిస్తారు
- ఇల్లెందు ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ

8వ పేజీలో



వృద్ధురాలికి కారు గుర్తును చూపిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియానాయక్